- ప్రధాని మోదీ రోడ్‌షోకి స్కూల్ పిల్లలు
- పదేండ్లలో ఐదురెట్లు పెరిగిన క్రెడిట్ కార్డుల జారీ
- 22తో ముగియనున్న హెచ్-1బీ రిజిస్ట్రేషన్ల గడువు
- ఎన్నికల్లో 71వేల మంది డిపాజిట్ గల్లంతు
- ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌కి జీవితఖైదు

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




**కేటీఆర్‌కు అమెరికా వర్సిటీ ఆహ్వానం**

ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనండి

మాజీ మంత్రికి నార్త్‌వెస్టర్న్ యూనివర్సిటీ విజ్ఞప్తి

› 2


బుధవారం WEDNESDAY 20.3.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14 +4+ 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 285 ‖ వెల (Price) రూ.6.50

ఏకాదశి | బుధవారం, సూర్యోదయం: 6-20, సూర్యాస్తమయం: 6-27. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: ఏకాదశి రాత్రి 2-23 వరకు. నక్షత్రం: పుష్యమి రాత్రి 10-38 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: పగలు 12-23 నుంచి పగలు 1-54 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-59 నుంచి పగలు 12-47 వరకు. అమృతకాలం: పగలు 3-34 నుంచి సాయంత్రం 5-20 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## కొత్త గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

జార్ఖండ్ గవర్నర్‌కు తెలంగాణ అదనపు బాధ్యతలు

ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్రపతి

నేడు రాజ్‌భవన్‌లో బాధ్యతల స్వీకరణ

గతంలో తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు

› 5



గడ్చిరోలి ఎన్‌కౌంటర్

## నలుగురు నక్సల్స్ మృతి

దండకారణ్యంలో తుపాకుల మోత

మృతుల్లో మంచిర్యాల, ఇంద్రవెల్లి కమిటీ సభ్యులు

ఆయుధాలు, విప్లవ సాహిత్యం స్వాధీనం

ఛత్తీస్‌గఢ్‌లో మరో ఇద్దరు హతం › 8



## ఆటోడ్రైవర్ ఆత్మహత్య

గిరాకీ లేక, కుటుంబ పోషణ భారమై..

ఫైనాన్స్ కిస్తీ చెల్లించక పోవడంతో ఆటోను లాక్కెళ్లిపోయిన ఫైనాన్షియర్లు

తల్లిదండ్రులు చనిపోవడంతో అనాథలైన ఇద్దరు చిన్నారులు

మలక్‌పేట బంజారాబస్తీలో విషాదం

› 5



## బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కార్యదర్శిపై కాంగ్రెస్ దాడి

'ఎస్సారెస్పీ నీళ్ల'పై పోస్టు పెట్టినందుకు అధికారపార్టీ దౌర్జన్యం

నల్ల జెండాలు పట్టుకొని పెద్దపల్లి జిల్లా ధర్మారంలో గులాబీ శ్రేణుల నిరసన

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి

› 2






- సర్కారేదీ.. సాయమేదీ..?



వడగండ్ల వానతో కామారెడ్డి జిల్లాలో 20 వేల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో పంటలు దెబ్బతిన్నాయి. నాలుగు రోజులవుతున్నా ఒక్కరూ వచ్చింది లేదు.. పంట నష్టం లెక్కలు తేల్చిందీ లేదు.. సర్కారు పరిహారం ప్రకటించిందీ లేదు. ఆగ్రహానికి గురైన రైతులు మంగళవారం భిక్కనూరు మండలం అంతంపల్లి శివారులో 44వ జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకోకు దిగడంతో ఇరువైపులా నాలుగు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది.

# 100 కోట్ల పంట నష్టం

## సోమవారం వరకే 50 వేల ఎకరాల్లో పలు పంటలు ధ్వంసం

హైదరాబాద్, మార్చి 19 (నమస్తే తెలంగాణ): ఇప్పటికే కరువుతో అల్లాడుతున్న రైతులను అకాల వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా శనివారం నుంచి మొదలైన ఈదురుగాలులు, వడగండ్లతో కూడిన అకాల వర్షాలు 50 వేల ఎకరాల్లో పంటలను ధ్వంసం చేశాయి. ధ్వంసమైన పంటల విలువ రూ.100 కోట్లకుపైగా ఉంటుందని వ్యవసాయశాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. బలమైన ఈదురు గాలులతో వరి పైరు, మొక్కజొన్న నేలకొరుగుతుంటే.. వడగండ్లతో వరి గొలుసులు, మామిడి పూత, కాయలు రాలిపోతున్నాయి. ఓ వైపు కరువు, మరోవైపు వడగండ్లతో రైతులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. పంటలను కాపాడుకునే దిక్కులేక రోదిస్తున్నారు. మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో జరిగిన పంట నష్టంపై వ్యవసాయశాఖ ఆరా › 5వ పేజీలో

### ఎకరాకు పదివేలు ఇవ్వండి



రాళ్ల వానతో దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి

వడగండ్ల వాన అన్నదాతను ఆగంచేసింది

పంట చేతికొచ్చే సమయంలో కన్నీళ్లు మిగిల్చింది

ఇలాంటి సమయాల్లో కేసీఆర్ స్వయంగా భరోసా ఇచ్చేవారు.. మీరెందుకు స్పందించడం లేదు

ప్రభుత్వానికి హరీశ్‌రావు ప్రశ్న › 5

## మరో ఇద్దరు రైతులు బలి



పిట్టల సుధాకర్ (ఫైల్)



ఆశన్న (ఫైల్)

ఓ వైపు అప్పుల కుప్పలు, మరోవైపు చేతికందని పంటలు

హనుమకొండ, ఆదిలాబాద్ జిల్లాల్లో ఇద్దరి బలవన్మరణం

వేలేరు/తాంసి, మార్చి 19: ఓ వైపు అప్పుల భారం.. మరోవైపు నీళ్లు లేక పంటలు దక్కకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఇద్దరు రైతులు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. హనుమకొండ, ఆదిలాబాద్ జిల్లాల్లో జరిగిన ఈ ఘటనలకు సంబంధించిన వివరాలు ఇలా.. హనుమకొండ జిల్లా వేలేరు మండలం పీచర గ్రామానికి చెందిన రైతు పిట్టల సుధాకర్ (43) తనకున్న మూడెకరాల్లో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బావిలో భూగర్భ జలాలు అడుగంటి సాగునీరు అందకపోవడంతో నెల రోజుల క్రితం ఒక బోరు, మళ్లీ వారం, పది రోజుల క్రితం మరో బోరు వేశాడు. అప్పులు చేసి బోర్లు వేసినా నీరు రాకపోవడంతో చేతికందిన పంటలు ఎండిపోయాయి. దానికి తోడు కుమార్తె పెండ్లికి చేసిన అప్పులు కలిపి సుమారు రూ.8 లక్షల వరకు ఉండటంతో ఎలా తీర్చాలో అర్థం కాక తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. సోమవారం సుధాకర్ బాయికాడికి పోయి వ్యవసాయానికి తెచ్చిన పురుగుల మందు › 2వ పేజీలో



దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందిన చిన్నారి సంగీత

## గాలి దుమారానికి ఎగిరిపోయిన చిన్నారి

రెండు ఇండ్ల తర్వాత స్లాబ్‌పై పడి మృతి

మెదక్ జిల్లా జాజితండాలో విషాదం

కౌడిపల్లి, మార్చి 19: అమ్మానాన్న పొలానికెళ్లారు.. కవలలైన ఆ అక్కాచెల్లెళ్లు సంగీత, సీత రేకుల షెడ్డుకు ఉయ్యాల కట్టుకొని ఆడుకుంటున్నారు.. అప్పుడే రాకాసి గాలిదుమారం సుడిగాలిలా విరుచుకుపడింది. గద్ద వచ్చి కోడిపిల్లను ఎత్తుకుపోయినట్టు ఆ సుడిగాలి ఉయ్యాలలో ఉన్న చిన్నారి సంగీతను రేకులషెడ్డుతోసహా విసిరికొట్టింది. ఆ వేగానికి రెండు ఇండ్ల అవతల ఓ స్లాబ్‌పై పడ్డ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. ఈ విషాద ఘటన మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం రాజిపేట జాజితండాలో చోటు చేసుకున్నది. చిన్నారి కుటుంబసభ్యుల వివరాల ప్రకారం.. జాజితండాకు చెందిన మంజుల, మాన్సింగ్ దంపతులకు సంగీత, సీత అనే కవలలు ఉన్నారు. అదే తండాలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సంగీత (6) ఒకటో తరగతి చదువుతున్నది. సోమవారం › 5వ పేజీలో

# ప్రాథమిక హక్కుల హత్య

- రాజ్యాంగ నిబంధనలు, చట్టం ఉల్లంఘన
- ఈడీ అరెస్టుపై సుప్రీంకోర్టులో కవిత పిటిషన్
- తనిఖీల కోసం వచ్చి అరెస్ట్ చేశారని ఫిర్యాదు
- విమాన టికెట్ ముందుగానే కొన్నారని ఆరోపణ
- ఎవరో ఇచ్చిన ప్రకటనపై కేసులో ఇరికించారు
- చర్యలు తీసుకొనేందుకు కోర్టు అనుమతివ్వలేదు
- అరెస్టు యాదృచ్ఛికం కాదు.. కుట్రలో భాగమే
- కేంద్రం చేతిలో ఈడీ కీలుబొమ్మగా మారింది
- తక్షణం విడుదల చేయాలి: కవిత విన్నపం

హైదరాబాద్, మార్చి 19 (నమస్తే తెలంగాణ): ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఏకపక్షంగా, నియంతృత్వంగా వ్యవహరిస్తూ తనను అరెస్ట్ చేసిందని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. నిబంధనలు, చట్టాలను ఉల్లంఘించడమే కాకుండా ప్రాథమిక హక్కులను ఘోరంగా హత్యచేసిందని పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం విధానం కేసులో కవితను ఈడీ అరెస్టు చేయడంపై ఆమె తరపు న్యాయవాదులు సోమవారం సుప్రీంకోర్టులో 537 పేజీల రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల 15న సుప్రీంకోర్టులో జరిగిన విచారణలో ఈడీ తరపున న్యాయవాది ఎస్వీ రాజు › 2వ పేజీలో

## ఈడీ ఆరోపణలు నిరాధారం

- మూడేండ్లు దర్యాప్తు చేశారు.. రూపాయి పట్టుకోలేదు
- సుప్రీంకోర్టు కూడా ఈడీ వాదనను తోసిపుచ్చింది
- ఆధారాలు సమర్పించలేదని విస్పష్టంగా పేర్కొన్నది
- ఎమ్మెల్సీ కవితపై ఆరోపణలను ఖండించిన ఆప్

న్యూఢిల్లీ, మార్చి 19: కేంద్రంలోని బీజేపీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఒక రాజకీయ ఆయుధంగా మారిందని ఆప్ నేతలు మండిపడ్డారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఆప్ కీలక నేతలకు రూ.100 కోట్ల ముడుపులు ఇవ్వడంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత పాత్ర ఉందంటూ ఈడీ చేసిన ప్రకటనను ఢిల్లీ మంత్రులు ఆతిశీ, సౌరభ్ భరద్వాజ్ తీవ్రంగా ఖండించారు. ఈడీ చేస్తున్న వాదనను గత ఏడాది ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కూడా తోసిపుచ్చిందని, ఆరోపణలకు తగిన ఆధారాలను దర్యాప్తు సంస్థ సమర్పించలేదన్న విషయాన్ని కోర్టు › 2వ పేజీలో



### అరెస్ట్ రాజకీయ కుట్ర

కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టేందుకే ఆమెపై ఈడీ కేసు

మోదీకి డబ్బిచ్చామని ఎవరైనా అంటే.. అరెస్టు చేస్తారా?

మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, సునీత ఆగ్రహం › 2



### ఢిల్లీ మద్యం కేసును విచారిస్తున్న జడ్జి నాగ్‌పాల్ బదిలీ

› 2



రేవంత్, పొంగులేటి

# బీజేపీతో టచ్‌లో!

- కాంగ్రెస్ సర్కారు కూల్చివేతకు కమలం పార్టీ ఎత్తులు
- రేవంత్ నమ్మదగిన వ్యక్తి కాదని బీజేపీ అభిప్రాయం
- పొంగులేటితో చేతులు కలిపేందుకే అధిక ప్రాధాన్యం
- అసెంబ్లీ ఎన్నికల ముందు వాళ్లతో టచ్‌లోనే మంత్రి
- లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీ సీఎంగా అవకాశం!
- ఆగస్టులోగా 'ఆపరేషన్ తెలంగాణ' పూర్తయ్యే చాన్స్
- ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ టార్గెట్‌గా ఎమ్మెల్సీ కవిత అరెస్ట్
- కేజ్రీవాల్ అరెస్టుతో ముగియనున్న ఈడీ ఎపిసోడ్
- 'నమస్తే తెలంగాణ'తో తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక విశ్లేషకుడు గాదె ఇన్నయ్య

నమస్తే తెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, మార్చి 19 (నమస్తే తెలంగాణ): బీజేపీతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వేర్వేరుగా టచ్‌లో ఉన్నారని, ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల తర్వాత తెలంగాణలో రాజకీయ సంచలనం చోటుచేసుకోబోతున్నదని తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక విశ్లేషకుడు గాదె ఇన్నయ్య చెప్తున్నారు. రేవంత్ సర్కారు పాల'పొంగు'లాంటిదేనని, బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కూలటం ఖాయమనే పక్కా సమాచారం ఉన్నదని అంటున్నారు. రాష్ట్రంలో గత కొన్ని నెలలుగా చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలతో పాటు బీజేపీ లక్ష్యంగా పెట్టుకున్న 'ఆపరేషన్ తెలంగాణ'పై ఆయన మంగళవారం 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడమే లక్ష్యంగా బీజేపీ నడిపిస్తున్న ఢిల్లీ మద్యం కేసులో ఎమ్మెల్సీ కవిత ఒక పావు మాత్రమేనని, రోజుల వ్యవధిలోనే కేజ్రీవాల్ అరెస్టుకు పూర్తిస్థాయిలో రంగం సిద్ధమైనట్టు తనకు సమాచారం ఉన్నదని తెలిపారు. కేజ్రీవాల్ అరెస్టుతో కథ సుఖాంతం చేస్తారని వెల్లడించారు. ఇంకా పలు ఆసక్తికర రాజకీయ పరిణామాలపై 'నమస్తే తెలంగాణ'తో గాదె ఇన్నయ్య పంచుకున్న అభిప్రాయాలు ఆయన మాటల్లోనే.. › 3వ పేజీలో

# ప్రయోజనం జీరో

ఆంక్షల నడుమ గృహజ్యోతి అమలు.. నిబంధనలతో సగంమంది దూరం

200పై ఒక్క యూనిట్ దాటినా పూర్తిబిల్లు.. యూఎస్‌సీ నంబర్ ఎంట్రీలో తప్పులు

ఎడిట్ ఆప్షన్ లేక ఇబ్బందులు.. సాఫ్ట్‌వేర్ లాక్‌తో కొత్త ఎంట్రీలకు నో

కరీంనగర్‌కు చెందిన శ్రీకాంత్‌కు గృహజ్యోతి పథకం వర్తించింది. అయినా ఈ నెలలో బిల్లు రావడంతో షాక్ అయ్యాడు. అధికారులను అడిగితే 200 యూనిట్లకు అదనంగా 12 యూనిట్లు కాల్చడంతో బిల్లు వచ్చినట్టు చెప్పారు. మరి 12 యూనిట్లకే బిల్లు రావాలి కదా అని ప్రశ్నిస్తే 200 యూనిట్లకు అదనంగా ఒక్క యూనిట్ వినియోగించినా మొత్తం బిల్లు చెల్లించాల్సిందేనని తేల్చిచెప్పారు.

సిద్దిపేట జిల్లాకు చెందిన శ్రీనివాస్ ప్రజాపాలన దరఖాస్తులో ఇచ్చిన యూఎస్‌సీ నంబర్‌ను డాటా ఎంట్రీలో తప్పుగా నమోదు చేయడంతో వేరే నంబరుకు జీరో బిల్లు వచ్చింది. ఆరా తీస్తే ఆ కనెక్షన్ పక్క గ్రామంలో ఉన్నట్టు తేలింది. దానిని మార్చేందుకు సాఫ్ట్‌వేర్‌లో ఎలాంటి ఆప్షన్లు లేవు.

హైదరాబాద్, మార్చి 19 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధి కోసం ప్రభుత్వం ఆర్భాటంగా అమలుచేస్తున్న గృహజ్యోతి పథకంతో ప్రజలు పడుతున్న ఇబ్బందుల్లో ఇవి కొన్ని మాత్రమే. ఆంక్షల కారణంగా 40 శాతానికిపైగా కనెక్షన్లకు గృహజ్యోతి అమలుకావడం లేదు. పథకం అమల్లో లోపాల కారణంగా మరో 25 శాతం మంది అర్హత ఉండీ ప్రయోజనం పొందలేకపోతున్నారు. గృహజ్యోతి పథకానికి సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల్లో ఎక్కడా కిరాయి ఇండ్లలో › 3వ పేజీలో

- ప్రాణానికి పరీక్ష



ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని గిమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదోతరగతి హిందీ పరీక్ష రాస్తుండగా పైకప్పు కూలి విద్యార్థిని అక్షయ తలపైనా, విధులు నిర్వహిస్తున్న ఇన్విజిలేటర్ పురుషోత్తంపైనా పడింది. అక్షయ తలకు గాయం కాగా.. పురుషోత్తం స్వల్పంగా గాయపడ్డారు. వీరిని గిమ్మ పీహెచ్‌సీకి తరలించి చికిత్స అందించారు. -జైనథ్